# మైనర్ బాలిక కు అండగా నిలవాలి



ఇంద్ర ప్రభ రాయికల్ మే18 యువతి, యువకులు చైతన్యం కావాలని మైనర్ బాలిక కు అండగా ఉండాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ అన్నారు.ఇటీవల మైనర్ బాలికకు న్యాయం చేయడం కోసం అందులో నిందితుడైన వ్యక్తి కుటుంబ సభ్యుల యొక్క అధికారాన్ని ఎదిరించి బాలిక పక్షాన నిలబడడం, ప్రధాన ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియ ప్రధాన రాజకీ అధికారపక్ష ,ప్రతిపక్ష నాయకులు చేతులెత్తేసి, ముఖం చాటేసినప్పటికీ ఇంకా కొంతమంది అయితే నిందితుడి కుటుంబ సభ్యుల అధికారానికి బాహాటంగానే మద్దతు ఇచ్చినప్పటికీ అధికార యంత్రాంగం నాన్చివేత ధోరణి ప్రదర్శించినప్పటికీ ,కొంతమంది ధోబూచులాడుతూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నప్పటికీ, బాధితులకు న్యాయం జరగడం కోసం, ప్రజాస్వామ్యాన్ని రక్షించడం కోసం , చట్టాన్ని తన పని తాను చేయించడం కోసం అతి కొంతమంది చిన్న చిన్న యూట్యూబర్స్ ,సోషల్ మీడియా మిత్రుల యొక్క సహకారంతో అతి కొంతమంది నాలాంటి నాయకులు, కొంతమంది ప్రజాస్వామ్యవాదులు మాత్రమే ముందుకు వచ్చారని అన్నారు.వారం రోజులుగా ధైర్యంతో విరోచితంగా పోరాటం చేసి మైనర్ బాలికకు న్యాయం చేసినందుకు, న్యాయం పక్షాన నిలబడ్డ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు దీని నుండి యువతి యువకులు చైతన్యమై ఎవరికివారుగా మీరు మీకుగా అవగాహన కలిగి ఉండి సొసైటీలో క్రూర జంతువుల వంటిదుర్మార్గ ధన బలంతో అధికారం దాహంతో ఒళ్ళు కొవ్వెక్కి ఉండే వెధవల మాటలు నమ్మి మోసపోకుండా మీరు అమ్మానాన్నల యొక్క, కుటుంబ సభ్యుల యొక్క మాటలు విని బుద్ధిగా చదువుకొని జీవితంలో పైకి రావాలని ఏకైక లక్ష్యం కలిగి ఉండాలని క్లబ్బులకు ,పబ్బులకు, సర్వీస్ సెంటర్లకు,వెళ్లకుండా అమ్మానాన్నలు కుటుంబ సభ్యులు గురువులు చెప్పినట్టు విని బుద్ధిగా చదువుకొని జీవితంలో పైకి రావడం కోసం మాత్రమే మీరు ఏకాగ్రత ముందుకెళ్లాలని అమ్మా నాన్నలు కూడా తమ పిల్లలకు కొంత సమయానికి కేటాయించి వారితో గడుపుతూ పిల్లలను ఒక కంట కనిపెడుతూ ఉండాలని కోరారు

## గ్రామాలకు తరలండి - క్యాంపెయిన్ కు సిద్ధం కండి



ఇంద్ర ప్రభ రాయికల్ మే18 జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాదిగ సంఘ భవనం లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ, మరియు అన్ని అనుబంధ విభాగాల అత్యవసర సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ఎంఎస్పీ, జగిత్యాల జిల్లా అధ్యక్షులు హాజరై గంగారం మాదిగ మాట్లాడుతూ "పద్మ శ్రీ" మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు "గో టూ విలేజ్" కార్యక్రమన్నీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని అందరూ పని చేయడానికి సిద్ధం కావాలని వారు పిలుపు నిచ్చారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికీ మన ప్రజల్లో నిరక్షరాస్యులే ఎక్కువ మంది ఉన్నారని చిన్న చిన్న ఇబ్బందులు మన వారికే ఎక్కువ ఎదురవు తుంటాయని అందులో మన వారు ఎక్కువ మంది పేదలే గనక ఆర్థిక ఇబ్బందులు మనవారిని మరింత ఎక్కువగా ప్రభావితం చేస్తాయని అన్నారు..ఈ పరిస్థితులను అధిగమించి మన పిల్లల చదువు మధ్యలో ఎక్కడా ఆపకుండా చూడాల్సిన బాధ్యత మన మీదనే ఉందని అందుకోసం నిరక్షరాస్యులైన మన తల్లిదండ్రులను అలాగే మన పిల్లలను సమావేశపరిచి వారిని చైతన్యం చేయడం మీద దృష్టి పెట్టాలని వారు అన్నారు. యస్ సి వర్గీకరణ సాధించాం గనుక ఆ ఫలాలు సంపూర్ణంగా విద్య, ఉద్యోగ రంగాలలో మనం మనవారికి అందేలా చేయడం మన ప్రధాన కర్తవ్యం అని వారు అన్నారు.. అందుకోసం మనకున్న యంఆర్పియస్ మరియు అన్ని అనుబంధ విభాగాల నాయకత్వం గ్రామాలకు తరలాలని అందుకే "గోటు విలేజ్" కార్యక్రమాన్ని నిర్వహిద్దామని వారు అన్నారు...గ్రామ స్థాయిలో ఉద్యమ నిర్మాణం బలోపేతం చేద్దాం దిమ్మెలు లేని గ్రామాల్లో నూతన దిమ్మెలను నిర్మిద్దాం..అలాగే జులై 7, ఎమ్మార్పీఎస్, ఆవిర్భావ దినోత్సవాలని ఘనంగా నిర్వహించడానికి సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాం.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎం.జె.ఎఫ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్టుపెల్లి లక్ష్మణ్, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్,మాజీ కౌన్సిలర్ బాలే శంకర్, బొల్లె అనిల్, జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జి బొల్లారపు దివాకర్, జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు, మాట్ల బుచ్చయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి మీసాల సాయిలు, మండల అధ్యక్షులు బండారి నరేష్, ధోనిపాల శంకర్, చెవులమద్ది రమేష్, మారంపల్లి శంకర్, నారపాక ప్రభాకర్, నరపాక దుబ్బయ్య, రాపెల్లి నవీన్ మోతే సుధాకర్, రాపెల్లి నవీన్, బాపూరపు గంగారం, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి నక్క సతీష్, తదితరులు పాల్గొన్నారు....

## రిపోర్టర్ లకు సన్మానం



ఇంద్ర ప్రభ రాయికల్ మే18 జగిత్యాల పట్టణంలోని మదీనా గెస్ట్ హౌస్ లో జరిగిన సెంట్రల్ ఎత్తేహాద్ ఏ మిల్లతే ఇస్లామీయ హింద్ ఎక్సలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్ అవార్డు వేడుక 2026 తరపున సీనియర్ రిపోర్టర్ సయ్యద్ గౌస్ మరియు సీనియర్ రిపోర్టర్, హ్యూమన్ రైట్స్ డిస్టిక్ మీడియా సెల్ ప్రెసిడెంట్ సయ్యద్ అహ్మద్ కు శాలువాతో మొమెంటుతో సన్మానం

## 5కె మారథాన్ ప్రారంభం

ఇంద్ర ప్రభ రాయికల్ మే18జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ మరియు యూత్ ఆద్వర్యం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల స్వామి వివేకానంద స్టేడియం నుండి 5ని మారథాన్ ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి, కౌన్సిలర్ అరవ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులకు సన్మానం



ఇంద్ర ప్రభ రాయికల్ మే18 జగిత్యాల జిల్లాలోని కలెక్టరేట్ ఆడిటోరియం లో జిల్లా మండలాల్లో మండల స్థాయి మొదటి రెండవ ర్యాంకులు సాధించిన 10వ తరగతి విద్యార్థుల సన్మాన కార్యక్రమం చేశారు రాయికల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపతిపూర్ కు చెందిన రెండవ ర్యాంకు సాధించిన న్యాతగిరి సంజన, అయేషా లను రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్కుమార్ చేతుల మీదుగా సన్మాన పత్రం, మెమొంటో లతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వీ ూూ డా. సంజయ్కుమార్, జిల్లా విద్యాధికారి ఎ. రాము గార్లతో పాటు మండల విద్యాధికారి రాఘవులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ జ రమణీ, ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య,పులిశెట్టి సంజయ్ కుమార్,గాలి పుష్పలత, చింత శైలజ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## 100 వ రక్తదానం ( ప్లేట్ లెట్స్ ) చేసిన మహ్మద్ బాబుజాన్.



ఇంద్ర ప్రభ రాయికల్ మే18ధర్మపురి పట్టణానికి చెందిన మమత అనే మహిళ రక్త కణాలు తక్కువ కావడంతో జగిత్యాల లోని ప్రభుత్వ దావఖానా లో అడ్మిట్ కావడంతో పరీక్షించిన వైద్యులు బి పాజిటివ్ రక్త కణాలు అవసరం అని చెప్పడంతో నేను వెంటనే స్పందించి ాణూ రక్త కణాలు ఇవ్వడం జరిగింది నేటితో నేను రక్తం మరియు ప్లాస్మా మరియు రక్త కణాలు అన్ని కలిపి డొనేట్ చేయడం 100వసారినేను అడగ్గానే నిస్వార్థంగా రక్తదానం చేస్తున్న ప్రతి ఒక్కరికి మరియు తెలంగాణ ప్రాణ దాతల సమూహానికి హృదయ పూర్వక ధన్యవాదములు

## ముత్యంపేట లో గ్రామ పంచాయతీ ఆస్తిని అమ్మేశారు చర్యలకై సిటీజన్ రైట్స్ కౌన్సిల్ ఫిర్యాదు



ఇంద్ర ప్రభ రాయికల్ మే 18 జగిత్యాల జిల్లాలోని మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలో గ్రామ పంచాయతీలో పంచాయతీ రాజ్ శాఖకు చెందిన ప్రభుత్వ భూమిని గ్రామ అభివృద్ధి కమిటీ వీడీసీ చట్టవిరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తులకు అమ్మిన ఘటనపై సిటిజన్ రైట్స్ కౌన్సిల్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.ఈ భూమి ప్రజా ఆస్తి , ఏ వ్యక్తి లేదా వీడీసీ సభ్యుల ప్రైవేట్ ఆస్తి కాదని స్పష్టం సిటిజన్ రైట్స్ కౌన్సిల్ స్పష్టం చేసింది. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 ప్రకారం గ్రామ అభివృద్ధి కమిటీకి భూమి అమ్మే అధికారం లేదని, వీడీసీ కేవలం ఒక సలహా సంఘమేనని సిటిజన్ రైట్స్ కౌన్సిల్ గుర్తు చేసింది. అయినప్పటికీ, ఈ అక్రమ అమ్మకంపై ముత్యంపేట గ్రామ పంచాయతీ కమిటీ చర్యలు తీసుకోకపోవడం, ఇంటి నంబర్లు కేటాయించే ప్రక్రియ ప్రారంభించడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించింది.ఈ వ్యవహారంపై పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులు, తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్, సంబంధిత ప్రభుత్వ కార్యదర్శులు, పంచాయతీ రాజ్ మంత్రివర్యులకు ఫిర్యాదు చేసినట్లు మండలి తెలిపింది. అక్రమ భూ లావాదేవీలపై తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునికి సన్మానం



ఇంద్ర ప్రభ రాయికల్ మే16 ఎస్సి ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆశీస్సులతో ధర్మపురి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా ఎన్నికైన నాగారం గ్రామ సర్పంచ్ చిలుముల లక్ష్మణ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేసిన అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు బంగారు దీపక్ దాసరి సతీష్

## బిజెపి ఒబిసి మోర్చారాష్ట్ర ఉపాధ్యక్షులు గా మచ్చ నారాయణ



ఇంద్ర ప్రభ రాయికల్ మే16 భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు గా రాయికల్ మాజీ సర్పంచ్ మచ్చ నారాయణ నియామకమైనారు.ఈ నియామకాన్ని రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు సూచన మేరకు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ప్రకటించారు ఇట్టి బాధ్యతని తపై నమ్మకం వుంచి ఈ బాధ్యత రావడానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఎంపీ ధర్మపురి అర్వింద్ ,నియోజక వర్గ ఇంచార్జ్ బోగ శ్రావణి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు లకు పట్టణ శాఖ అధ్యక్షులు మల్లారెడ్డి బిజెపి కుటుంబ సభ్యుల అందరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు బిజెపి మరింత బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.

## జగిత్యాల జిల్లా బట్రాజ్ సంఘం నూతన కమిటీ సభ్యుల సన్మానం,



ఇంద్ర ప్రభ రాయికల్ మే 16 మెట్పల్లి పట్టణ బట్రాజు సంఘం మాజీ అధ్యక్షుడు అరవ శ్రీనివాస రాజ్ స్వగృహంలో జగిత్యాల జిల్లా బట్రాజు సంఘం నూతన కమిటీ సభ్యులను సన్మానించిన తెలంగాణ రాష్ట్ర బట్రాజు యూత్ మాజీ అధ్యక్షులు కూరపాటి నరసింహారాజ్ శాలువాలతో సన్మానించి నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో భాగంగా మెట్పల్లి బట్రాజు సంఘం వైస్ ప్రెసిడెంట్ నన్నపు రాజ్ రవి రాజ్ మరియు ఇతర సంఘ సభ్యులను ఘనంగా సన్మానించారు తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంగం యూత్ మాజీ అధ్యక్షులు కూర పట్టి నరసింహారావు ను జగిత్యాల కమిటీ మరియు మెట్పల్లి కమిటీ బట్రాజు సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బట్రాజు సంఘం అధ్యక్షుడు గణపతి నరేందర్ రాజ్ మెట్పల్లి బట్ట సంఘం మాజీ అధ్యక్షుడు అరవ శ్రీనివాస రాజ్ కమిటీ సభ్యులు వైస్ ప్రెసిడెంట్ నన్నపురాజు రవి రాజ్ టీచర్ రవీందర్ రాజ్ మహేందర్ రాజ్ ఖాదీ శ్రీనివాస రాజ్ డాక్టర్ నాగరాజ్ ల్యాబ్ శ్రీనివాస్ రాజ్ కృష్ణంరాజు అంజం రాజ్ మరియు ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు

## ప్రత్యేక పల్లకి సేవ.. పంచామృత అభిషేకం, ముడుపు సమర్పణ ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ

ఇంద్ర ప్రభ రాయికల్ మే18 అధిక జ్యేష్ట మాసము శుక్ల పక్షం పాడ్యమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకంచేశారు.ఆదివారం -- సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. .ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.తదియపర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం లిఅమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది.తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు ఈకార్యక్రమములోలిఫౌండర్ ఉచైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్సహాయ కోశాధికారి వడ్ల గట్ట గోపి , సహాయ కార్యదర్శి భారతాల రాజసాగర్, చెన్నూరి శ్రీధర్,ఎలిమెల్ల సత్యనారాయణ, వేముల రాజేష్,యాంసాని శంకరయ్య, నాగరాజు, భీంరావ్,అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు



Printed, Published and owned by: BONALA RAMADEVI, Printed at: INDHRA PRABHA Printers, H.No: 5-99, ALGUNOOR, mdl : THIMMAPUR, Dist : KARIMNAGAR,
Published From : 9-9-129/2, Ramnagar, KARIMNAGAR. 505002, (Telangana), APTEL\2011\37901, Editor : BONALA THIRUMAL,Cell: 7386493385, Email : indraprabhaknr@gmail.com,